## క్లుప్తంగా

### ఉత్తమ పౌరులుగా ఎదగాలి

**ఏన్కూరు:** విద్యార్థులు గురువులు సూచించిన సన్మార్గంలో ప్రయాణించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని వీవీహెచ్ ఫౌండర్ దేవికి వాసుదేవ కోరారు. స్థానిక గురుకుల విద్యాలయంలో వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. చదువుతోపాటు నైపుణ్యాలను నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరెం వరలక్ష్మి, ప్రిన్సిపాల్ టి.శ్రీనివాసరెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ అంజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత వృత్తి శిక్షణా తరగతులు ప్రారంభం

**సత్తుపల్లి:** సత్తుపల్లిలోని ఎన్టీఆర్‌నగర్, పీవీ నరసింహారావు సింగరేణి క్వార్టర్స్‌లలో శుక్రవారం చేతివృత్తి శిక్షణా తరగతులను కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు జి.మధురవాణి షాలేంరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో ఏరియా లేడీస్‌క్లబ్ సెక్రటరీ సునీత మురళీ, పర్సనల్ మేనేజర్ పి.శివకేశవరావు, సీనియర్ పీఓ దేవదాస్, దుర్గాప్రసాద్, సళ, సాగర్, నందూనాయక్ పాల్గొన్నారు.

### పరీక్షకు సకాలంలో హాజరుకావాలి

**పెనుబల్లి:** మండలంలోని అడవిమల్లెల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 4న ఆదివారం సీఓఈ పరీక్షకు వచ్చే విద్యార్థులు సకాలంలో హాజరుకావాలని ప్రిన్సిపాల్ ఎం.రాజ్యలక్ష్మి తెలిపారు. పరీక్ష ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించబడుతుందన్నారు.

### జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**వైరా:** నేడు ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాను యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సూచించారు. శుక్రవారం వైరాలో ఆయన మాట్లాడుతూ.. సుమారు 65కు పైగా కంపెనీలు 5,000ల ఉద్యోగాలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని, టెన్త్ నుంచి పీజీ వరకు విద్యార్హతలను బట్టి ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

### రసాయనిక ఎరువులతో అధిక దిగుబడులు

**ఏన్కూరు:** రసాయనిక ఎరువులతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయాధికారి నరసింహారావు తెలిపారు. మండలంలోని రాయామాదారం గ్రామంలో వాటర్‌షెడ్ సంస్థ అధ్వర్యంలో రైతులు తయారు చేసే ఎరువులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాటర్‌షెడ్ ద్వారా వాగుల్లో నీరు నిలిచే విధంగా రాతి కట్టలు, చెక్‌డ్యాములు కట్టడం వలన నీరు నిలిచి పంటలకు సాగు నీరు అందుతుందన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు నాగరాజు, పంచాయితీ కార్యదర్శి బానోత్‌రాజేష్, ఏఈఓ అంగోతు రవి పాల్గొన్నారు.

### కేసు నమోదు

**చింతకాని:** మండలంలోని నేరడ గ్రామంలో స్థల వివాదంపై ఇరు కుటుంబాల మధ్య కొట్లాట శుక్రవారం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి ఒకరిపై మరొకరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. ఇరువర్గాలకు చెందిన గంగుల సాయిరూప, తిరపయ్యలతో పాటు పది మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు.

**వేధింపులపై..**

మండలంలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన చల్లా హైమావతిని కొంత కాలంగా ఆమె అత్త, మామ, ఆడపడచు.. ఆమె భర్త శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు మామ చల్లా నాగేశ్వరరావుతో పాటు మిగిలిన వారిపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు.

### సెల్‌ఫోన్ అప్పగింత

**తల్లాడ:** పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను శుక్రవారం తల్లాడ పోలీసులు అప్పగించారు. అన్నారుగూడెం గ్రామానికి చెందిన గోవిద్ మురళీకృష్ణ రెండు నెలల క్రితం రూ.18 వేలు విలువైన సెల్ ఫోన్ పోగొట్టుకుని. తల్లాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు సీఐఈఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ అవుట్‌చేసి ఫోన్‌ను ఎస్సై కొండలరావు బాధితుడికి అప్పగించారు.

### యూటీఎఫ్ సమావేశాన్ని జయప్రదం చేయాలి

**చింతకాని:** ఈ నెల 4న నేలకొండపల్లిలో జరగనున్న టీఎస్‌యూటీఎఫ్ జిల్లా విస్తృత కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తోటకూరి శ్రీనివాసరావు, ఉదారపు నాగేశ్వరరావు తెలిపారు. మండల పరిధిలోని నాగులవంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమావేశం కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల బాధ్యులు కృష్ణ, విజయ, సునీల్ కుమార్, కృష్ణవేణి, ఉషాదేవి, కవిత, సుచేత, ధర్మరాజు, ఆదామ్, రాంబాబు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా కల్వర్టు

- విరిగిన రక్షణ గోడలు
- కల్వర్టుపై ధ్వంసమైన రోడ్డు
- పట్టించుకోని అధికారులు
- భయాందోళనలో ప్రయాణికులు



రెబ్బవరం-ఖానాపురం గ్రామాల మధ్యలో రిజర్వాయర్ కుడి కాలువపై ఉన్న కల్వర్టు (ఇన్‌సెట్) కల్వర్టుపై రోడ్డు ధ్వంసమై కుంగిన దృశ్యం





కల్వర్టుకు ఇరువైపులా కూలిపోయిన రక్షణ గోడలు

**వైరారూరల్:** మండలంలోని పలు గ్రామాలకు వెళ్లేందుకు వైరా రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువల కల్వర్టులు ప్రధాన మార్గాలుగా ఉన్నాయి. ఇటువంటి కల్వర్టుల వద్ద రక్షణ గోడలు(సైడు వాల్స్) విరిగి ప్రమాదభరితంగా మారిన నేపథ్యాన ఇటుగా ప్రయాణించేందుకు ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఖానాపురం వెళ్లే మార్గంలో కుడి కాలువ మీద ఉన్న కల్వర్టుకు ఒక వైపు పూర్తిగా రక్షణ గోడలు విరిగిపోవడంతో పాటు కల్వర్టుపై పలు రకాల పిచ్చి చెట్లు మొలవడంతో విరిగిన గొడలు కనబడకుండా ఉంటున్నాయి. అతే కాకుండా కల్వర్టుపై రోడ్డు ధ్వంసమైంది. నిత్యం ఈ మార్గంలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడంతో ఎప్పుడు ఎటువంటి సంఘటనలు జరుగుతాయో తెలియని పరిస్థితి నెలకొంది.

**ఆంధ్రా వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం..**

మండలంలోని ఖానాపురం, రెబ్బవరం గ్రామాలతో ఏపీలో ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలంలోని నెమలి, కొణిజర్ల, ఊటుకూరు తదితర గ్రామాలకు వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం. దాంతో ఇటుగా నిత్యం ద్విచక్రవాహనాలు, ఆటోలు వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. ఇదే క్రమంలో తెలంగాణకు సరిహద్దుగా ఉన్న ఏపీలోని నెమలిలో ప్రతిష్టాత్మక దేవస్థానం ఉన్న నేపథ్యాన అక్కడ జరిగే పలు జాతరలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలకు ప్రజలు అధిక సంఖ్యలో ప్రయాణాలు సాగిస్తుంటారు. అంతే కాకుండా భారీ మూలమలుపుల వద్ద కనీసం సూచిక బోర్డులు కూడా లేని పరిస్థితి. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం చోద్యం చూడడం విశేషం.

**కల్వర్టుపై ధ్వంసమైన రోడ్డు..**

గత రెండేళ్ల కిందట వైరా సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు మొదలుపెట్టారు. ఆ సమయంలో హైవే నిర్మాణ పనుల్లో భాగంగా రోడ్డు మరమ్మతులకు గ్రావెల్ అవసరమైన నేపథ్యాన.. సంబంధిత శాఖ అధికారులు కొండకొడిమ శివారులోని గుట్టల వద్ద నుంచి గ్రావెల్ తోలకానికి అనుమతించారు. దీంతో కాంట్రాక్టర్లు భారీ టిప్పర్లతో ఈ మార్గం గుండా తోలకాలు చేపట్టారు. ఈక్రమంలో కల్వర్టు రోడ్డు పూర్తిగా ధ్వంసమవడంతో పాటు కుండి ప్రయాదాలకు నిలయంగా మారింది.

**మరమ్మతులు మరిచారు..**

కల్వర్టుపై రోడ్డు పూర్తిగా ధ్వసమై కంకర తేలినా సంబంధిత శాఖ మరమ్మతులు మరిచారు. రోడ్డు తక్కువ వెడల్పు కలిగి ఉండడంతో భారీ వాహనాలు రాకపోకలు సాగించడం ఇబ్బందిగా మారింది. కావున ఎటువంటి ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**అధికారులు స్పందించాలి..**



రెబ్బవరం-ఖానాపురం గ్రామాల మధ్యలో రిజర్వాయర్ కుడి కాలువకు అనుసంధానంగా ఉన్న కల్వర్టుకు ఇరువైపులా రక్షణ గోడలు విరగడమే కాకుండా భారీ వాహనాలు రాకపోకలు సాగించడంతో కల్వర్టుపై రోడ్డు మొత్తం ధ్వంసమై ప్రమాదకరంగా మారిన నేపథ్యాన అధికారులు స్పందించి తక్షణమే మరమ్మతు పనులు చేపట్టాలి.

– గుజ్జర్లపూడి దేవరాజ్, గోవిందపురం

**ఆంధ్ర వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం..**



ఖానాపురం, గన్నవరం గ్రామాలకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేకపోవడం, ఏపీలోని గంపలగూడెం, నెమలి, ఊటుకూరు గ్రామాలకు వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం కావడంతో నిత్యం ఇటుగా వందల సంఖ్యలో ఆటోలు రాకపోకలు సాగిస్తుంటాయి. కావున ఎటువంటి ప్రమాదాలు జరకముందే అధికారులు చొరవ తీసుకోవాలి.

– తూము సుధాకర్, రెబ్బవరం

## ఈజీఎస్ సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం

**ఎర్రుపాలెం:** మండలకేంద్రంలోని ఈజీఎస్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ దేవరకొండ శిరీష అధ్యక్షతన ఈజీఎస్ 15వ విడత సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం నిర్వహించారు. తొలుత జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ఆవిర్భావ దినోత్సవము నిర్వహించి.. మీనవోలు, ఎర్రుపాలెం గ్రామాల్లో అదనపు డీఆర్డీఓ డి.శిరీష కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో 2085 పనులకు సంబంధించి 78.16 కోట్ల విలువైన పనుల నిమిత్తం ఖర్చు చేసిన తీరుపై గ్రామాల వారీగా డీఆర్‌పీలు సోషల్ ఆడిట్ తనిఖీ నివేదికలను చదివి వినిపించారు. రికార్డులను సక్రమంగా అప్‌డేట్ చేయని ఫీల్డ్ అసిస్టెంట్లుకు, పంచాయతీ కార్యదర్శులకు జరిమానాలు విధించారు. పెండింగ్‌లో ఉన్న వాటిని వెంటనే పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.శ్రీనివాస్‌రావు, ఏపీడీ పి.వెంకటపతి రాజు, అంబుడ్స్‌మెన్ కె.రమేష్ బాబు, విజిలెన్స్ సూపరిండెంట్ వీవీఎస్ సుబ్రహ్మణ్య శాస్త్రి, అసిస్టెంట్ మేనేజర్ విజిలెన్స్ పవన్, ఎస్ఆర్పీ రమేష్, ఎంపీఈఓ శ్రీలక్ష్మి, ఏపీఓ నాగరాజు, టీఏలు, ఫీల్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అడిషనల్ డీఆర్డీఓ శిరీష

## ఒలింపియాడ్ టాపర్‌గా మోక్షిత్



మోక్షిత్

**కల్లూరు:** ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్‌లో కల్లూరు సెంచరీ టెక్నో స్కూల్ మూడో తరగతి విద్యార్థి ధర్మసోత్ మోక్షిత్ జిల్లా మొదటి స్థానంలో నిలిచాడు. ఈసందర్భంగా విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ ఏగుపాటి కృష్ణారావు, ప్రిన్సిపాల్ ఎండీ బర్కతుల్లా, ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించారు.

## ‘ఉపాధి హామీ’ ఆవిర్భావ దినోత్సవం



మధిరరూరల్: వేడుకల్లో పాల్గొన్న ఉపాధిహామీ కూలీలు

**మధిరరూరల్/ సత్తుపల్లిరూరల్/ ఏన్కూరు:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) 19వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం మధిరలోని దేశినేనిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో, సత్తుపల్లిలోని పంచాయతీలో, ఏన్కూరు పంచాయతీ కార్యలయం ఎదురుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పని ప్రదేశంలో ఉపాధిహామీ కూలీల సమక్షంలో జరిగిన వేడుకల్లో ఎంపీడీఓలు షేక్.సీలార్ సాహెబ్, జయరాం, ఏన్కూరులోని కూలీలకు ఏపీఓ సూరయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొని ఈజీఎం కూలీలకు స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓలు బాబురావు, జానకి, సూరయ్య, రామిరెడ్డి, ఇన్‌చార్జ్ జేఈ ఆవుల సంతోష్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, షేక్ ఖాజా మొయిద్దీన్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రమీల, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ రైతును ఆదుకోవాలి



పామాయిల్ మొక్కను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు, రైతులు

**సత్తుపల్లి:** పామాయిల్ తోట వేసి నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు కోరారు. సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పుచ్చకాయల సోమిరెడ్డి ఆగ ఆరేళ్ల క్రితం 12 ఎకరాల్లో పామాయిల్ మొక్కలు నాటగా.. కొన్ని మొక్కలకు గెలలు రాకపోవడం, మరికొన్ని చనిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. శుక్రవారం అశ్వారావుపేట మండలం ఆయిల్‌పాం రైతులు పరిశీలించారు. రైతు సంఘం నాయకులు ఆలపాటి రాము, పిన్నమనేని మురళీ, తలశిల ప్రసాద్, కొక్కెరపాటి పుల్లయ్య, భీమిరెడ్డి కృష్ణారెడ్డి, బండి శ్రీనివాసరెడ్డి, తుంబూరు చిలకారెడ్డి, తాళ్లూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

## కేంద్రానిది ప్రజా వ్యతిరేక బడ్జెట్..

**వైరా/సత్తుపల్లిటౌన్:** పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజావ్యతిరేక బడ్జెట్‌గా ఉందని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాసరావు విమర్శించారు. శుక్రవారం రైతు సంఘాల ఆధ్వర్యంలో వైరా బస్టాండ్ సెంటర్లో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బడ్జెట్‌లో సంక్షేమ రంగాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. కార్పొరేట్ శక్తులకు భారీ రాయితీ కల్పిస్తూ పేదలకు మొండిచేయి చూపించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు కంకణాల అర్జునరావు, నాయకులు పైడిపల్లి సాంబశివరావు, పారుపల్లి కృష్ణారావు, వడ్లమూడి మధు, సంక్రాంతి నరసయ్య, శ్రీనివాసరావు, రామకృష్ణ, సీఐటీయు నాయకులు నాగేశ్వరరావు, మహేష్, అశోక్, యలదండి బాబు, శిరీష తదితరులు పాల్గొన్నారు.



వైరా: బడ్జెట్ ప్రతులు దగ్ధం చేస్తున్న రైతు సంఘాల నాయకులు

## మల్లు నందినికి ఎంపీ టికెట్ ఇవ్వాలి

**ముదిగొండ:** ఖమ్మం ఎంపీ టికెట్ మల్లు నందినికి ఇవ్వాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొమ్మినేని రమేష్‌బాబు విలేకరులకు తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ కోసం పనిచేసిన నందినికి ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పసుపులేటి దేవేంద్రం, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ఝాన్సీరాణి, నాయకులు పాల్గొన్నారు.

## పశు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**చింతకాని/బోనకల్:** పశువులకు సోకే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకుడు డాక్టర్ శ్రీనివాసరావు, తెలిపారు. చింతకాని మండలంలోని పాతర్లపాడు, బోనకల్‌లోని కలకోట, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో పశువైద్య విశ్వవిద్యాలయాల అనుబంధ కళాశాలల పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యాధుల నివారణకు పశువులకు సకాలంలో టీకాలు వేయించాలన్నారు. ఈ వైద్య శిబిరంలో పశువులకు గర్భకోశ వ్యాధులు, గాలికుంటు వ్యాధులు, చూడు పరీక్షలు వంటి సమస్యలపై చికిత్స చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బొర్రా ప్రసాదరావు, గ్రామ మాజీసర్పంచ్ పిచ్చయ్య, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, యూనివర్శిటీ అధ్యాపకులు ఉదయ్‌కుమార్, మండల పశువైద్యాధికారులు అన్వేష్, రామ్‌జీ, నాగులవంచ పశువైద్యుడు శ్రీహరి, గ్రామపెద్దలు పైడిపల్లి కిషోర్, నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్, ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటరమణ, ప్రొఫెసర్ డాక్టర్ అనుమోలు విజయ్, డాక్టర్ భాను, సహాయ సంచాలకులు డాక్టర్ పండరిబాబు, గోపాలమిత్రలు, తదితరులు పాల్గొన్నారు.



చింతకాని: పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీటీసీ ప్రసాదరావు, తదితరులు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వైరారూరల్/ఎర్రుపాలెం:** మండలంలోని 11 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతుల దృష్ట్యా వైరారూరల్ మండలంలోని లక్ష్మీపురం ఫీడర్ పరిధిలోని గండుగలపాడు, స్నానాల లక్ష్మీపురం, ముసలిమడుగు, కొండకొడిమ, ఖానాపురం, స్టేజీపినపాక, సిరిపురం, పూసలపాడు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ కుమార్ శుక్రవారం తెలిపారు. అదే విదంగా ఎర్రుపాలెం మండలకేంద్రంలో విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని మీనవోలు ఫీడర్ పరిధిలోని మీనవోలు గ్రామంలో విద్యుత్‌లైన్ మరమ్మతుల కారణంగా కరెంట్ కట్‌చేస్తున్నట్లు ఏఈ జి.అనూష తెలిపారు. శనివారం ఉదయం 8 గంటనుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరెంట్ ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

# మార్పు కోసం తీర్పు ఇచ్చారు..

**సత్తుపల్లి/ పెనుబల్లి/ కల్లూరురూరల్:** ప్రజలు మార్పు కావాలని కోరుకొని తీర్పు ఇచ్చారు. ప్రభుత్వం మీ కోసమే మరో రెండు హామీలు అమలు చేసేందుకు సిద్ధమైందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం 64 మంది లబ్ధిదారులకు, పెనుబల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో 26 మంది లబ్ధిదారులకు, కల్లూరులోని రైతు వేదికలో 33 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందించారు. అదే విధంగా రేగళ్లపాడు, గొరిగూడెం డబుల్‌బెడ్‌రూం లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, మిగిలిన వారికి కూడా వారంరోజుల్లో చెక్కులు అందుతాయని, ఎటువంటి అపోహలు, ఆందోళనలు చెందాల్సిన పనిలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అశోక్‌చక్రవర్తి, తహసీల్దార్లు ప్రతాప్, యోగీశ్వరరావు, సాంబశివుడు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఎంపీపీలు లక్కినేని అలేఖ్య, దొడ్డా హైమావతి, ఎంపీటీసీలు కిరణ్‌కుమార్, గోపిరెడ్డి, ఝాన్సీ నిరంజన్. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శివవేణు, చల్లగుళ్ల నర్సింహారావు, వినుకొండ కృష్ణ, ఇరపా కృష్ణారావు, అప్పారావు, బత్తుల భరత్ పాల్గొన్నారు.



సత్తుపల్లి: డబుల్ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి, తదితరులు

**కిష్టారం భూనిర్వాసితుల సమస్యలపై సమావేశం**

**కల్లూరు:** కిష్టారం భూ నిర్వాసితుల సమస్యల గురించి ఎమ్మెల్యే మట్టా రాగమయి శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ అశోకచక్రవర్తితో సమావేశమయ్యారు. కిష్టారం ఓసీ కొరకు సింగరేణి వారు కిష్టారం గ్రామంలో సేకరిస్తున్న 36-02.1/4 కుంటల భూమికి ప్రస్తుత మార్కెట్‌ను అనుసరించి నష్ట పరిహారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిష్టారం భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

## ఎస్సెస్సీ విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన



మార్కులను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

**సత్తుపల్లిటౌన్:** పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల ఫార్మేటివ్ అసెస్‌మెంట్ రికార్డులను శుక్రవారం ఎంఈఓ బి.రాములు పర్యవేక్షణలో మండల విద్యానోడల్ అధికారి సక్కా రాజేశ్వరరావు తనిఖీ చేశారు. తెలుగు, హిందీ సబ్జెక్కుల రికార్డులను హరిలాల్, ఇంగ్లీష్, బయాలజీ సబ్జెక్టులను శ్రీనివాసరెడ్డి, ఫిజిక్స్, మ్యాథ్స్ సబ్జెక్టులను జె.మురళీమోహన్ పరిశీలించారు. వార్షిక పరీక్షల్లో 80 మార్కులు ప్రశ్నాపత్రం ఉండగా మిగతా 20 మార్కులను పాఠశాలల్లోని ఉపాధ్యాయులే కేటాయిస్తారు. తనిఖీలు నిర్వహించిన ఉపాధ్యాయులు ఆయా సబ్జెక్టులకు వేసిన మార్కుల తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేకేఆర్ సీఎస్ఆర్ ఆధిత్య పాఠశాల డైరెక్టర్ చలసాని శ్రీవైష్ణవి, ప్రిన్సిపాల్ చైతన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భూములు పేదలకు పంచాలి

**సత్తుపల్లిటౌన్:** తెలంగాణ అటవీఅభివృద్ధి సంస్థను రద్దు చేసి ఆ భూములను పేదలకు పంచాలని సత్తుపల్లి అటవీ డివిజనల్ అధికారి మంజులకు ఆదివాసీ జీవన విధానం సంఘం బాధ్యులు శుక్రవారం వినతిపత్రం అందించారు. అశ్వారావుపేట మండల పరిధిలోని సుమారు 4,948 ఎకరాల భూములను గత 48 ఏళ్లుగా అటవీ అభివృద్ధి కార్పొరేషన్ అనుభవిస్తుందని పేర్కొన్నారు. ఈ భూముల వ్యవహారంపై ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు స్పందించాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘం బాధ్యులు పి.క్రాంతి, సోయం బాబురావు, తాండ్ర బుచ్చిబాబు, ఈసం విజయరావు, కారం వెంకటేష్ పాల్గొన్నారు.

## డీపీఓకు వినతి

**బోనకల్:** బోనకల్ గ్రామపంచాయతీలోని 11,12 వార్డుల్లో విడదీసి స్టేషన్ బోనకల్‌గా ప్రత్యేక పంచాయతీని ఏర్పాటు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్‌కు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ మాట్లాడుతూ.. 11, 12 వార్డుల్లో నివసిస్తున్న ప్రజలు బోనకల్ పంచాయతీకి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొండబాల కరుణాకర్, నాయకులు కృష్ణప్రసాద్, తెలుగు యువత కార్యదర్శి రవికుమార్, బీఆర్ఎస్, కాంగ్రెస్ , సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

## తహసీల్ ఎదుట ఆందోళన

**ముదిగొండ:** పట్టా భూములు ఆక్రమించిన వారిని ప్రశ్నిస్తే దౌర్జన్యం చేస్తున్నారని యాదవులు ముదిగొండ తహసీల్ ఎదుట శుక్రవారం ఆందోళన నిర్వహించారు. సర్వే నంబర్ 179లో 21మంది యాదవులకు 17.10ఎకరాల భూమికి పట్టాలు ఇచ్చారని, ఆ పట్టా భూమిని గ్రానైట్ పరిశ్రమల యజమానులు ఆక్రమించారన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం తహసీల్దార్ రామారావుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పురుషోత్తం, వెంకటేశ్వర్లు, ఉపేందర్, రాజు, సతీష్, సుభద్ర, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే కార్మికుల సమ్మె నోటీస్

**మధిర:** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొంటామని తెలుపుతూ.. శుక్రవారం రైల్వే కాంట్రాక్టు కార్మికులు సమ్మె నోటీస్ అందజేశారు. మధిర రైల్వే స్టేషన్ మాస్టర్ కె.సుధీర్ బాబు, ఎం.పద్మారావు లకు రైల్వే స్టేషన్‌లో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు శీలం నరసింహారావు ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ అందించారు. మురళి, మధు, వెంకటేశ్వర్లు, కృష్ణవేణి, మేరి, జ్యోతి, జయమ్మ, మోహన్ రావు, రమేష్ పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**సత్తుపల్లిరూరల్:** ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం సత్తుపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై నిర్వహించే సమ్మెకు సీపీఐ మద్దతు ఇస్తుందన్నారు. మండల కమిటీ సభ్యులు తాటి వీరభద్రం, కుమారి, రాజు, కృష్ణయ్య, రాజమ్మ, తిరుపతమ్మ, కుమారి పాల్గొన్నారు.

## క్యాలెండర్లు ఆవిష్కరణ

**బోనకల్:** బోనకల్ మండల విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ, మాతృ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వజ్రాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బుర్గుల అప్పాచారి, కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రామాచారి పాల్గొన్నారు.

## విద్యార్థులకు అల్పాహారం

**ఏన్కూరు:** స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నపాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బయాలజీ ఉపాధ్యాయురాలు పి.నిర్మల శుక్రవారం అల్పాహారం అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పాంగురంగయ్య, ఉపాధ్యాయులు చంద్రిక, సుభాషిని, సత్యవతి, నిర్మల, లత, అన్నపూర్ణ, అనిత పాల్గొన్నారు.

# సర్పంచ్‌లకు వీడ్కోలు సన్మానం



కారేపల్లి: ఆదెర్ల స్రవంతిని సన్మానిస్తున్న ఎంపీడీఓ చంద్రశేఖర్, సీఐ తిరుపతిరెడ్డి

**కారేపల్లి/వైరారూరల్:** గ్రామాభివృద్ధిలో ప్రజల మన్ననలు పొందిన వారిని ప్రజలు ఎప్పటికీ మరువరని సింగరేణి ఎంపీడీఓ ఎం.చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం కారేపల్లి (సింగరేణి) గ్రామ పంచాయతీ కార్యాలయంలో సింగరేణి సర్పంచ్‌గా విధులు నిర్వర్తించిన ఆదెర్ల స్రవంతిని సీఐ తిరుపతిరెడ్డితో కలిసి ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఉసిరికాయలపల్లి పంచాయతీ సర్పంచ్‌గా విధులు నిర్వర్తించిన బానోత్ బన్సిలాల్‌తో పాటు పాలకవర్గ సభ్యులను గ్రామస్తులు, అధికారులు ఘనంగా సన్మానించారు. వైరా మండలంలోని తాటిపూడి గ్రామ పంచాయతీ మాజీ పాలకవర్గం సభ్యులకు, ఆరోగ్యశాఖ సిబ్బంది, ప్రత్యేకాధికారి ఎస్.పవన్‌కుమార్‌లను శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, గ్రామ కార్యదర్శులు రవికుమార్, యాకలక్ష్మి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్, సీపీఐ మండల కార్యదర్శి రామస్వామి, ఎంపీటీసీలు, జ్యోతిమోహన్ రమాదేవి, ఉప సర్పంచ్ చంద్రశేఖర్, వార్డు సభ్యుడు తిరపతయ్య, గ్రామపెద్దలు తిరుపతిరావు, సురేందర్ మనియార్, శ్రీనివాసరావు, హనీఫ్, నాగేశ్వరరావు, గోపాల్‌నాయక్, నర్సయ్య, తాజుద్దీన్, రాంబాబు, శ్రీను, రవి, సుధాకర్, మోహన్, షేట్‌రాం, శంకర్, సక్రు, మాన్‌సింగ్, తాటిపూడి, కోస్తాల మాజీ సర్పంచులు భట్టా పెద్ద భద్రయ్య, మంచాల జయరాజు, అంబేడ్కర్ యువజన, కాంగ్రెస్ నాయకులు నాగరాజు, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, బాబురావు, శ్రీనివాసరావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

**ముదిగొండ/బోనకల్:** సర్పంచ్ పదవీకాలం ముగియటంతో ముదిగొండ, పండ్రేగుపల్లి తాజా మాజీ సర్పంచ్‌లు మందరపు లక్ష్మి, ఓబినబోయిన అమరయ్యలను పంచాయతీ పాలకమండలి సభ్యులను, బోనకల్‌లోని గోవిందాపురం (ఎల్) గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులను శుక్రవారం అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు సన్మానించారు. అదే విధంగా ఆయా పంచాయతీల్లోని పలువురి అధికారులను ప్రత్యేకాధికారులగా ప్రభుత్వం నియమించింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామారావు, ఎంపీడీఓ అశోక్‌కుమార్, ఎంపీఓ సూర్యనారాయణ, ఏపీఓ రంగనాయకమ్మ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**తల్లాడ:** మండలంలోని 27 మంది సర్పంచులకు గాను 23 మంది సర్పంచ్‌లకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓ ప్రభాకర్‌రావు, ఎంపీపీ శ్రీనివాసరావు, ఎంపీఓ శ్రీదేవి, ఏఈ అశోక్ సర్పంచులు సంఘం మండల అధ్యక్షులు కోటారెడ్డి, సర్పంచులు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.